ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.18.02.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, ఖతార్ దేశాలు ద్వైపాక్షిక సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంచుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి.

2. ప్రజల సౌకర్యాల కొరకు కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుండడం వల్లే ప్రజల జీవితాల్లో అనూహ్యమైన మార్పులు వచ్చాయని కేంద్ర వ్యవసాయ , రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.

3. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని ప్రారంభించి ఈరోజుతో 9 ఏళ్లు పూర్తవుతున్నాయి.

4. పెరుగుతున్న సైబర్ నేరాలకు వ్యతిరేకంగా డిజిటల్ ల్యాండ్ స్కేప్‌ను సురక్షితంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## INDIA AND QATAR

భారత్, ఖతార్ దేశాలు ద్వైపాక్షిక సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యా న్ని పెంచుకోవాలని నిర్ణయించాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానిల మధ్య న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన ప్రతినిధి స్థాయి చర్చల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖలోని కాన్సులర్ , పాస్‌పోర్ట్, వీసా, ఓవర్సీస్ ఇండియన్ వ్యవహారాల కార్యదర్శి అరుణ్ కుమార్ ఛటర్జీ ఈ సాయంత్రం న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఖతార్ అమీర్ ల మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చలు వాణిజ్యం , ఇంధనం, పెట్టుబడులు, ఆవిష్కరణలు, సాంకేతికత, ఆహార భద్రత, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించాయని అన్నారు.

**ARUN KUMAR CHATTERJEE**

ప్రతినిధి స్థాయి చర్చల తర్వాత , ఇరు దేశాలు రెండు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి. ద్వంద్వ పన్నులను నివారించడం , ఆదాయ పన్నులకు ఎగవేతను నిరోధించడం లక్ష్యంగా మరో ఒప్పందంపై రెండు దేశాల మధ్య కూడా సంతకం చేశాయి.

ఇండియా-ఖతార్ బిజినెస్ ఫోరమ్‌లో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ... భారత్-ఖతార్ భవిష్యత్ భాగస్వామ్యం స్థిరత్వం , సాంకేతికత, వ్యవస్థాపకత, ఇంధనం అనే వాటిపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. వాణిజ్యం , వ్యాపారం స్వభావం పరివర్తనాత్మక మార్పులను సూచిస్తోందని, ఇంధన వాణిజ్యం నుండి కృత్రిమ మేధస్సు , ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, క్వాంటం కంప్యూటింగ్ , సెమీకండక్టర్స్ వంటి రంగాలకు విస్తరించడం, వాణిజ్యంలో పరివర్తనాత్మక మార్పును సూచిస్తుందని మంత్రి అన్నారు.

**S/B - పియూష్ గోయల్**

**NSD**

**MP - NAKSHA PROGRAM**

ప్రతి ఒక్కరి ప్రయోజనాల కొరకు కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుండడం వల్లే ప్రజల జీవితాల్లో అనూహ్యమైన మార్పులు వచ్చాయని కేంద్ర వ్యవసాయ , రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. ఈరోజు మధ్యప్రదేశ్లోని రైసేన్ లో- నేషనల్ జియోస్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే -నక్ష పైలట్ కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... ఈ నక్ష కార్యక్రమం ద్వారా ఆస్తుల పటాలను తయారు చే యడం ద్వారా, ఆస్తుల రికార్డులను సవరించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ మాట్లాడుతూ... ప్రయోగ ప్రాతిపదికన చేపడుతున్న ఈ నక్ష కార్యక్రమం ద్వారా భూ రికార్డులు సవరిస్తామని తెలిపారు . అభివృద్ధిని సాధించడానికి ఏ అవకాశాన్ని కూడా వదులుకోమని చెప్పారు . ఇదే కార్యక్రమంలో వాట ర్ షె డ్ యాత్ర ను కూడా ప్రారంభించారు . అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానా ల ద్వారా ఈ నక్ష కార్యక్రమం ప్రజలు తమ ఆస్తుల రికార్డులను సులభంగా పొందడానికి వీలు కలుగుతుంది . ఈ కార్యక్రమం పూర్త యితే ఆస్తుల వివాదాలు సమసిపోవడమే కాకుండా ప్రజల్లో విశ్వాసాన్ని కలిగిస్తుందని అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి , కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని, మధ్యప్రదేశ్ మంత్రులు ఎంపీలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

**NSD**
**REV. BJP - LEGISLATIVE PARTY MEETING**

ఢిల్లీ బిజెపి శాసనసభా పక్ష సమావేశం రేపు న్యూఢిల్లీలో జరుగుతుంది. కొత్తగా ఎన్నికైన బిజెపి ఎమ్మెల్యేలందరూ ఈ సమావేశంలో పాల్గొంటారు. ఢిల్లీ తదుపరి ముఖ్యమంత్రి పేరును ఖరారు చేసే అవకాశం ఉంది. ఈనెల 20వ తేది గురువారం దేశ రాజధాని ప్రాంతంలోని రాంలీలా మైదానంలో ప్రమాణ స్వీకారం నిర్వహించే అవకాశం ఉంది . ఇటీవల జరిగిన ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో మొత్తం 70 స్థానాలకు గాను బిజెపి 48 స్థానాలను గెలుచుకుంది.

NSD

**NEPAL PM- NEPAL STUDENT DEATH IN ODISHA**

ఒడిస్సా లోని భువనేశ్వర్ లో గల ప్రైవేటు విశ్వవిద్యాలయంలో నేపాలి విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటనపై ఒడిస్సా పోలీసులు కేసు నమోదు చేశారు . ఈ ఘటనకు సంబంధించి ఒకరిని పోలీసులు అరెస్టు చేశారు. కాగా ఈ ఘటన జరగడం పట్ల నేపాల్ ప్రధానమంత్రి కెపి శర్మ ఓలీ ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితిని అంచనా వేసేందుకు భారత ప్రభుత్వంతో దౌత్య మార్గాల ద్వారా ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేస్తూ , ఈ ఘటనలో బాదిత నేపాలి విద్యార్థులకు సహాయం అందించేందుకు నేపాలి ప్రభుత్వము ఇద్దరు అధికారులను నియమించింధని తెలిపారు. ఆదివారం రోజు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఈ ఘటన జరగగా బాధితులకు న్యాయం జరగాలని కోరుతూ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నేపాల్ దౌత్య కార్యాలయం- భారత ప్రభుత్వం తోను భువనేశ్వర్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం తోనూ ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతోంది, కాగా అక్కడ చదువుకుంటున్న నేపాలి విద్యార్థిని విద్యార్థులు అక్కడే హాస్టల్ లో ఉండటానికి గాని లేదా తిరిగి నేపాల్ కు వెళ్లడానికి వారి అనుకులాతకు అనుగుణంగా ఏర్పాట్లు చేసినట్లు నేపాల్ దౌత్య కార్యాలయం వెల్లడించింది.

**NSD**

**PM - FASAL BIMA YOJANA**

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పిఎంఎఫ్ బి పై ప్రారంభించి ఈరోజుతో 9 ఏళ్లు పూర్తవుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పథకాన్ని 2016 లో ప్రారంభించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం పోతున్న రైతులకు ఆర్థిక సహాయం అందించడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. రైతుల ఆదాయం ప్రభావితం కాకుండా ఈ పథకము కీలక పాత్ర పోషించింది. అదే విధంగా నూతన వ్యవసాయ విధానాలను అవలంబించడానికి కూడా దోహదపడింది. ఈ పథకం విజయవంతంగా అమలు కావడాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను పునర్ వ్యవస్థీకరించి వాతావరణ ఆధారిత పంట బీమా

పథకం గా 2025-26 సంవత్సరానికి అమలు చేయడానికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఇందు కొరకు 69 వేల 515 కోట్ల రూపాయలను బడ్జెట్లో కేటాయించింది.

NSD

**AMIT SHAH**

జమ్మూ కాశ్మీర్లో కొత్త నేర చట్టాల అమలుపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన ఈరోజు సమావేశం జరిగింది . ఈ సమావేశంలో జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా , ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా, సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ చట్టాలకు సంబంధించి పోలీసు, జైలు, ప్రాసిక్యూషన్, ఫోరెన్సిక్ విభాగాల్లో అమలు చేయవలసిన నిబంధనలపై సమీక్ష జరిపారు. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా విలేకరులతో మాట్లాడుతూ... ఈ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు చేపడతామన్నారు . కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం లను దేశ వ్యాప్తంగా గత ఏడాది జూలై ఒకటో తేదీ నుంచి అమలు చే స్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతమున్న సమాజానికి అనుగుణంగా చట్టాలను మరింత పారదర్శకంగా , సమర్ధవంతంగా అమలు చేసేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయి.

NEWS POOL

**SHIELD**

ఆర్థిక వ్యవస్థకు , ప్రజలకు సైబర్ క్రైమ్ కీలకమైన ముప్పుగా మారిందని, రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీ మిషన్‌కు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంద ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాలకు వ్యతిరేకంగా డిజిటల్ ల్యాండ్ స్కేప్‌ను సురక్షితంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని పునరుద్ఘాటించారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఈరోజు జరిగిన సైబర్ సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌లోని మొదటి షీల్డ్ 2025లో ప్రసంగిస్తూ ... రాష్ట్రం సైబర్-

సెక్యూర్ బిజినెస్ హబ్‌గా మారాలనే విజన్‌ను రేవంత్ రెడ్డి వివరించారు. డిజిటల్ నేరాలను ఎదుర్కోవడానికి పోలీసులు , విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య సరైన సహకారం ఉండాలని అన్నారు. తప్పుడు ప్రచారాలు, ఆర్థిక వ్యవస్థను అస్థిరపరుస్తాయని , ప్రజల మనోభావాలను దెబ్బతీస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, సైబర్ నిర్వహణకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

సౌండ్ బైట్ ... రేవంత్ రెడ్డి

అంతకుముందు తెలంగాణ ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రాష్ట్ర పోలీసులు 380 కోట్ల రూపాయల సైబర్ మోసాలను అడ్డుకున్నారని, గత ఏడాదిలో సైబర్ నేరగాళ్ల నుంచి 180 కోట్ల రూపాయలను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు . షీల్డ్ 2025 సందర్భంగా, డిజిటల్ భద్రతను బలోపేతం చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి సైబర్ ఫ్యూజన్ సెంటర్‌ను ప్రారంభించారు.

**MSL**

**GOVT - RURAL GRANT**

పంజాబ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్ లోని గ్రామీణ స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం 562 కోట్ల రూపాయలకు పైగా గ్రాంట్ ను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. పంచాయతీరాజ్ సంస్థలు, ఈ గ్రాంట్లు గ్రామీణ స్థానిక సంస్థలకు అందించడం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**QATAR-AMIR VISIT**

India and Qatar have decided to elevate their bilateral relations to a

Strategic Partnership. The decision was taken during delegation-level talks between Prime Minister Narendra Modi and the Amir of Qatar, Sheikh Tamim Bin Hamad Al-Thani, in New Delhi today. Briefing the media in New Delhi this evening, Secretary for Consular, Passport, Visa and Overseas Indian Affairs, in the External Affairs Ministry, Arun Kumar Chatterjee, said, the bilateral talks between Prime Minister Modi and the Amir of Qatar focussed on strengthening trade, energy, investments, innovation, technology, food security, culture, and people-to-people ties. Following the delegation-level talks, the two countries signed two Memorandums of Understanding (MoUs). The Secretary said, one MoU is related to upgrading the ties between India and Qatar to a strategic partnership.

**[ARUN KUMAR CHATTERJEE-MEA-30 SECS]**

Another MoU aimed at avoiding double taxation and preventing fiscal evasion concerning taxes on income was also signed between the two countries. Earlier in the day, both nations also signed two other MoUs to enhance business and investment collaboration in the presence of Union Commerce and Industry Minister Piyush Goyal and his Qatari counterpart, Sheikh Faisal bin Thani bin Faisal Al Thani.

Addressing the India-Qatar Business Forum, Mr. Goyal highlighted that the India-Qatar future partnership will rest on the pillars of sustainability, technology, entrepreneurship, and energy. The Minister added that the nature of trade and business is witnessing transformative changes, evolving from energy trade to emerging technologies like artificial intelligence, the Internet of Things (IoT), quantum computing, and semiconductors.

**S/B - Piyush Goyal**

**GAURAV :: KAVITA EP-I 18.02.2025**

**MP - NAKSHA PROGRAM**

Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chauhan said that the Center is working in the interest of every section, due to which there has been a big change in the lives of citizens. Mr. Chauhan was addressing the gathering at the launch of a pilot program called the National Geospatial Knowledge-based Land Survey-Naksha in Raisen, Madhya Pradesh, today. He said that the Naksha program will map the property and will help a lot in correcting the property records. Madhya Pradesh Chief Minister Dr. Mohan Yadav said that land records will be corrected in the Naksha pilot program. He said that no stone will be left

unturned in development. During this, the Watershed Yatra was also flagged off. The aim of the Naksha program is to provide citizens with simple and secure access to their land records through modern technology and digital means. This initiative will reduce land disputes and increase the confidence of citizens. Union Minister of State for Rural Development and Communications Dr. Chandrashekhar Pemmasani and ministers from the MP state government were also present at the program.

**<>SANJEEV SHARMA/BHOPAL /MAIL/1549 HRS**

**RAJADURAI DP-I 18.02.2025**

**PM - FASAL BIMA YOJANA**

Pradhan Mantri Fasal Bima Yojana (PMFBY) has completed nine years today. Prime Minister Narendra Modi had launched this scheme in 2016, which aims to provide financial support to farmers suffering crop loss and damage arising out of natural calamities. The scheme has played a crucial role in stabilizing farmer's incomes while promoting the adoption of innovative agricultural practices. After Recognizing the success and potential of the scheme, the Union Cabinet had approved the continuation of Pradhan Mantri Fasal Bima Yojana and Restructured Weather Based Crop Insurance Scheme till 2025-26 with a total budget of over 69 thousand 515 crore rupees.

<><>AKSHIT/1223

**AMIT SHAH**

Union Home Minister Amit Shah today chaired a review meeting in New Delhi on the implementation of new criminal laws in Jammu and Kashmir. Lieutenant Governor of Jammu and Kashmir Manoj Sinha, Chief Minister Omar Abdullah, and senior officials attended the meeting. The implementation and current status of various new provisions related to police, prisons, prosecution, and forensics in Jammu and Kashmir were reviewed. Speaking to the media after the meeting, Chief Minister Omar Abdullah said efforts will be made to raise awareness among the people of Jammu and Kashmir about these new laws. The new criminal laws, namely the Bharatiya Nyaya Sanhita, Bharatiya Nagarik Suraksha Sanhita, and Bharatiya Sakshya Adhiniyam, which were implemented nationwide on 1st July last year, aim to make India’s legal system more transparent, efficient, and adaptable to the needs of contemporary society.

**GAURAV EP-I 18.02.2025**

**REV. BJP - LEGISLATIVE PARTY MEETING**

**Delhi** BJP legislative party meeting will be held in New Delhi tomorrow. All the newly elected BJP MLAs along with senior leaders of the party will participate in the meeting. According to the party sources, the name of Delhi's next Chief Minister is likely to be finalized during the meeting. The swearing-in ceremony for the next Chief Minister is expected to be held on Thursday at Ramlila Maidan in the national capital. The BJP had won 48 out of 70 seats in the Delhi assembly elections.

**<><>DIPENDRA/1620 HRS**

**GAURAV EP-I 18.02.2025**

**GOVT - RURAL GRANT**

Union Government has released the Fifteenth Finance Commission grants of over 562 crore rupees for rural local bodies in Punjab, Uttarakhand, and Chhattisgarh. The Union Panchayati Raj Ministry said these grants, provided to the Panchayati Raj Institutions and rural local bodies, play a crucial role in strengthening grassroots democracy. The Ministry said Punjab gets over 225 crore rupees, Chhattisgarh over 244 crore, and Uttarakhand received more than 93 crore rupees during 2024-25 for strengthening rural governance.

**<><>DIPENDRA/1629 HRS**

**VISHNU :: AARTI MP-I**

**18.02.2025 NEPAL PM- NEPAL STUDENT DEATH IN ODISHA**

The Odisha Police have registered a case in connection with the reported suicide of a Nepalese girl student at a private university in Bhubaneswar and have arrested a student from the university in this regard. Nepal’s Prime Minister, KP Sharma Oli, has expressed concern over the incident, stating that his government is actively engaging through diplomatic channels to address the situation. In a social media post, he noted that the Nepalese Embassy in New Delhi has dispatched two officers to counsel Nepalese students affected by the incident in Odisha. The incident, which occurred on Sunday, has triggered tension on the university campus, with students and student organizations demanding justice for the deceased student. Meanwhile, the Nepalese Embassy remains in contact with the Indian government and the Odisha Chief Minister’s office in Bhubaneswar, coordinating with authorities on the matter. Arrangements are being made to ensure that Nepalese students can either stay in their hostels or return home, depending on their preferences.

**<><><> CB/Prakash Dash, Bhubaneswar, mail,**